

జేఎన్‌టీయూలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూలోని డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. సాయినగర్, 6వ ఫేజ్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఈఈ చంద్రశేఖర్, సీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర్లు, జీహెచ్‌ఎంసీ ఏఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ అప్‌డేట్ చేయండి

ప్రిన్సిపాళ్ల సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



సాక్షి,మేడ్చల్ జిల్లా: ఎస్సీ,ఎస్టీ ఇంటర్ విద్యార్థుల డిజిటల్ కీ ఫర్ స్కాలర్‌షిప్ ఆన్‌లైన్‌లో ఫేస్ రికగ్నిజేషన్ సిస్టమ్ అప్‌డేట్ చేస్తేనే జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఫోర్టల్‌లోకి వస్తుందని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు ,ప్రిన్సిపాళ్లలతో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలో మండలాల వారీగా ప్రతి కాలేజీలో పెండింగ్‌పై ఎదురవుతున్న కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ థీమ్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. వారం రోజుల్లో పోర్టల్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని కాలేజీల్లో ఎక్కువ శాతం పెండింగ్ ఉండటానికి వలస విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడమేనని ప్రిన్సిపాళ్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఇన్ యాక్టివేట్ నుంచి యాక్టివేట్ చేయడంలో, డ్రా బాక్స్‌కు పంపడంలో, ఎస్ఎస్‌సీ మెమో ప్రకారం ఆధార్‌లో వివరాలు లేకపోవడం వల్ల కొంత జాప్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దష్టికి ప్రిన్సిపాళ్లు తీసుకు వచ్చారు. ఆన్‌లైన్‌లో సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తెలిపారు. కాలేజీలలో ఉత్తీర్ణత శాతాన్ని 80 శాతానికి తగ్గకుండా పెంచడంతోపాటు అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూనియర్ కాలేజీల్లో అవసరమైన తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు డ్రైనేజీ, వాటర్ లీకింగ్, విండోస్ వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే.. తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. సమావేశంలోజిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

మూసాపేట: కూకట్‌పల్లిలోని స్వాన్‌లేక్ గేటెడ్ అపార్టుమెంట్‌లో నివాసం ఉండే గృహిణి రేణు అగర్వాల్ హత్య కేసు నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు వేగవంతం చేశాయి. కూకట్‌పల్లి పోలీసులు, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి డీఐలు, సీసీఎస్, ఎస్‌ఓటీ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డాయి. ఓ ప్రత్యేక బృందం పని మనుషులు రోషన్, హర్ష్ సొంత ఊర్లు అయిన జార్ఖండ్‌కు వెళ్లారు. రాంచీ సమీపంలో పక్క పక్క గ్రామాల్లో రోషన్, హర్ష్ ఉంటారని తెలుస్తోంది. కలకత్తాకు చెందిన శంకర్ అనే వ్యక్తి యొక్క ఏజెన్సీ ద్వారా రేణు అగర్వాల్ ఇంటిలో పని మనుషులుగా నియమితులయ్యారు. దీంతో శంకర్‌ని కూడా విచారించనున్నట్లు తెలుస్తుంది. హఫీజ్‌పేటలోని రైల్వే స్టేషన్‌లో స్కూటీని స్వాధీనం చేసుకుని అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ నెంబర్, సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తును మరింత వేగవంతం చేశారు.



SBI SARB-II బ్రాంచ్ (20945)
ఇం.నం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదుట, RTC క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ -500020

(రూల్- 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి యగు దిగువ సంతకందారు **05-05-2025 తేదీ గల డిమాండ్ నోటీసు** జారీ చేసి, **రుణగ్రహీత: పొట్లపల్లి కమలాకర్ రావు తండ్రి పొట్లపల్లి మల్లికార్జున రావు (లేటు)** వారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 95,77,632/- (తొంభై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **05-05-2025** వరకు వడ్డీను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13లో ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **10 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియచేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఎటువంటి వ్యవహారాలైనా మొత్తం **రూ. 95,77,632/- (తొంభై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **05-05-2025** నుండి దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మొ॥వాటి కోసం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి చార్జీకు లోబడి ఉంటాయి అని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లో ఉప-సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీ కమలాకర్ రావు పొట్లపల్లి తండ్రి (లేటు) శ్రీ మల్లికార్జున్ రావు పొట్లపల్లి పేరున ఉన్న, SRO కాప్రా వద్ద నమోదైన సేల్ డీడ్ నం.4481/2023, తేది:10-08-2023 ప్రకారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, GHMC కాప్రా సర్కిల్ మరియు మండలం పరిధిలో కాప్రా, భావననగర్, పీవర్స్ కాలనీ (వార్డ్ నం.01 మరియు బ్లాక్ నం.03 క్రింద కవర్ చేయబడినది) వద్ద గల 2308.44 చ. అడుగుల బిల్టప్ ఏరియా (స్టిల్ట్ ఫ్లోర్ 468.60 చ.అ. +మొదటి అంతస్తు 919.92 చ.అ., రెండవ అంతస్తు 919.91 చ.అ. కలిగిన) గల 96.14 చ. మీటర్లకు సమానమైన 115.00 చ.గజాల విస్తీర్ణపు సర్వే నం.లు 159, 162 నుండి 166లో నం.235 గల ప్లాట్ మరియు దానిపై నివాసిత ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 33'-00" వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం.236/ఙ, **తూర్పు:** ప్లాట్ నం.234, **పశ్చిమం:** ప్లాట్ నం.235 భాగం.

తేదీ: 10-09-2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

- **SEMI COMMERCIAL HOUSE 200SYDS**, EAST, 10+YEARS, G+1, 3000SFT #SUN CITY, BANDLAGUDA JAGIR, TGPA, 10mnts Gachibowli, PRICE 2.75CR #BANK LOAN, 7702104140, 9849271323 (whatsapp only) [SSP25000148]

LAND FOR SALE

- ఈస్ట్ ఫేసింగ్ & కార్నర్ 200+227=427 గజాల 2 ప్లాట్‌లు అమ్మబడును @ మహేశ్వరం 100 అడుగుల హైవే రోడ్‌కి 2వది పార్క్‌కు ఆనుకొని HMDA ఫైనల్ అప్రూవల్ Rs:11400 గజం. 9966521191 [SCA25008101]
- **Vantimamide Siddipet District** Hyderabad Karimnagar Highway 20 Gunta Land for Sale @6.5L per Gunta. Ph : 8548838837 [SCA25008093]

PLOT FOR SALE

- డైరెక్ట్ కంపెనీ ఆఫర్, **HMDA** పరిధిలో RRR దగ్గరలో, కేవలం 121 గజాలు 3,60,000 వేలకే, Nr. యాదగిరిగుట్ట, నెమిల Village EMI కలదు. Ph: 8341294298 [HA-8267]
- ఫ్యూచర్ సిటీ@ కడ్తాల్ టౌన్‌లో DTCP అప్రూవల్ వెంచర్‌లో అన్ని డెవలప్‌మెంట్స్‌తో వెంటనే ఇల్లు కట్టుకునే ప్లాట్స్ కలవు బ్యాంక్ లోన్ కలదు. సంప్ర: 9666695886 [HA-1503]

SALE / RENT

- కనీసం 1600 చ॥గజాలు లేక అపైన భూమి రోడ్డు ఫేసు 120' జంటనగరములు లేక పాత రంగారెడ్డి జిల్లాలో పెట్రోల్‌పంప్ కొరకు కొనబడును/అద్దె ప్రాతిపదికన కావలెను. సంప్ర॥ 9440072841 [YA-2880]

TO-LET

- సెల్లార్లో 500 చ॥గ॥ దుకాణం, గోడౌన్ కోసం అద్దె: Hydలోని బాలాజీ గ్రాండ్ బజార్ బషీర్‌బాగ్, శాంతినికేతన్ Aprt 3000/- PM. 9885083276 [SCA25008083]

Services

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9100329739 [H-800538]

BUSINESS OFFER

- **ITR/Salary Slip** లేకుండా 48 గంటల్లో హోమ్ లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937 [HA-503]
- రుణాలు : ఇల్లు కొనుటకు 80% ఇళ్లు కట్టుటకు 80%, ప్లాట్ కొనుటకు 60%, ఇంటి తనఖా 60%, ప్లాట్ తనఖా 50% ఆదాయ పత్రం లేకున్నా, ప్లాన్ లేకున్నా, కమర్షియల్, ఇండస్ట్రీ రుణాలు, Best Bank and Best Rates, up to 20Cr. సంప్రదించండి : 9100168293, 9949632678 No ADVANCE, No COMMISSION (CLEAR PROFILES, T&C Apply). [SCA25008103]

CHITS & DEPOSITS

- కపిల్ చిట్స్ 1L-కోటివరకు చిట్స్ కలవు. పాతచిట్స్ & కొత్త చిట్స్ 10L చీటీ వేసిన వారికి స్పెషల్ గిఫ్ట్ ఇవ్వబడును. హెల్త్ ఇన్సూరెన్స్ చేయబడును. 9948208005 [SCA25008024]

DISTRIBUTORS

- డీలర్స్ కావలెను : ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ వారి EV స్కూటర్ల కొరకు జిల్లా & మండల స్థాయిలో డీలర్స్ కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు. Ph: 9160001682 [HA-35169]

INSURANCE

- **LIC OF INDIA Offers Life Long** Pension + Insurances= To Pay 5,10,15 Years. Health Insurances, Private Finances (1%), Part or Full Time Jobs Available. Lion SAMRAT 9246351657, 9246521657 [HA-16137]

PERSONAL CARE

CHANGE OF NAME

- **I, Bontapally Narender S/o** Bontapally Veeresham Ro:1-321 Padmavathy Colony Farooq nagar, Shadnagar, T.G, Original Certificate name mistakes, Changed my name & Certificates Corrections BONTHAPALLY NARENDER S/o BONTHAPALLY VEERESHAM [SCA25008090]
- **I, S.B Venu Gopal R/o 10-139/1** PVN Colony Malkajgiri to Inform that my Son S.V Dhanush Manikanta Born on 20/10/2010 in Niloufer Hospital. His name was incorrect in Birth Certificate S.V Dhanush Manikanta his correct name is Silamkoti Dhanush [HA-15451]
- **I, RATHODE THARYA** S/o: Naanu R/o: Yousufguda Police Line as per my all Records my Father Name is Naanu Recorded but in my Driving Licence my Father Name is Recorded Rathode Naanu please Correction my Father Name only NAANU [SCA25008100]

LOST

- **I, V.Suresh. R/o.1-7-5, Kamala nagar,** ECIL, 500062 Lost my Original Link Sale Deed No: 4718/1986, SRO: Medchal. while travelling at Radhika X Road on 01-09-2025 if anybody found pls return. Ph: 9949183574 [HA-1736]

OLD AGE HOME

- వృద్ధులు, NRI'S లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & చీర్యాల్. మీన్స్ భోజన వసతి. 7981467036, 939103 9990, 6281125552 [H-783382]

Wanted

- **Hyd-రియల్ ఎస్టేట్ Co. కై మార్కెటింగ్ Exe.** కావలెను. కోకాపేట్, శంకరపల్లిలో విల్లాస్/ ప్లాట్స్ సేల్స్ కై జీ+కమీ+2 వీలర్+రూం+బో. ఫ్రీ, Age: 32, నె.లక్ష రూ. ఫ్రెష్/Exp. 7416396781 [HA-15606]
- అ.సెగ్యూర్డ్స్, హౌస్ కీ, వాచ్‌మెన్ అమీర్‌పేట, పఠాన్‌చెరు, ఎల్బీనగర్, ఆదిభట్ల కా. నర్సులు లోడింగ్ అన్ లోడింగ్ 8331837003, 8522944605 [SCA25008047]
- **Wanted Helpers, Sales Boys** & Computer Operator Good Salary Laurestine Flowers Shop B.Hills Ph : 9849849052 [SCA25008087]
- **Concord Drugs Ltd, Brahmanapally,** Near Turkayamjal, Sagar Road : We have a job openings for Graduates- Male Candidates., Ph : 7032640251 [HA-1956]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell :9912225453

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9010244403	కూకట్‌పలి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	9912225453



నేడు ఉచిత వైద్య శిబిరం

మూసాపేట: మూసాపేట జనతానగర్‌లోని చిత్తారమ్మ ఆలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫ్లాన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ సికింద్రాబాద్‌ పారడైజ్‌ ప్రాజెక్టు కో చైర్మన్‌ రమేష్‌ తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ వాగ్దేవి స్టేషనరీ సహకారంతో లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ సికింద్రాబాద్‌ పారడైజ్‌ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉంటుందని అన్నారు. రక్తదానం, జనరల్‌ పరీక్షలు, కేన్సర్‌పై అవగాహన ర్యాలీ, కంటి పరీక్షలు, ఆక్యుపంచర్‌ థెరపీ, ఆరోగ్య భీమాపై అవగాహన, విద్యావికాస్‌ విద్యార్థుల సాధికారికత వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు.

డీవీజీ ట్రస్ట్‌ ద్వారా ఆర్థిక సాయం.. పరామర్శ



ఆల్విన్‌కాలనీ: కార్పొరేటర్‌ వెంకటేష్‌గౌడ్‌ వద్ద డ్రైవర్‌గా పనిచేసిన పాపిరెడ్డి కాలనీకి చెందిన శివ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దొడ్ల రామకృష్ణ గౌడ్‌ శివ కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మోజెస్‌, రాము, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో స్టేషనరీ సామగ్రి అందజేత



మూసాపేట: ఫతేనగర్‌ డివిజన్‌ దీన్‌దయాల్‌ నగర్‌ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం 40 మంది విద్యార్థులకు సేల్స్‌ ఫోర్స్‌ సాఫ్ట్‌వేర్‌ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాగ్‌, బుక్స్‌, వాటర్‌ బాటిల్‌, లంచ్‌ బాక్స్‌, స్టేషనరీ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఈశ్వరి, చిదంబరం, సందీప్‌, కంచర్ల, నాయకులు సాయిల్‌ యాదవ్‌, మహేంద్‌, విజయభాస్కర్‌ రెడ్డి, సతీష్‌గౌడ్‌, పోచారం అశోక్‌, కుమార్‌, భవాని, నాగేష్‌, వెంకట్‌ రెడ్డి, శివ యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్‌ బ్రిడ్జి పనులు ప్రారంభించాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: ట్రాఫిక్‌ రద్దీ ప్రాంతాల్లో ఫ్లై ఓవర్‌ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి జోనల్‌ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న నియోజకవర్గంలో ట్రాఫిక్‌ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఫతేనగర్‌, బాలానగర్‌ వై జంక్షన్‌, ఐడీఎల్‌ స్వాన్‌లేక్‌, పోలీస్‌ స్టేషన్‌ జంక్షన్‌, జేఎన్‌టీయూ జంక్షన్‌, వసంత్‌నగర్‌– గోకుల్‌ ప్లాట్స్‌ హైటెన్షన్‌ జంక్షన్‌లలో తీవ్ర ట్రాఫిక్‌ రద్దీ నెలకొంటున్నదని తెలిపారు. ట్రాఫిక్‌ సమస్య పరిష్కారం కోసం గత బీఆర్‌ఎస్‌ హయాంలో నూతన ఫ్లై ఓవర్‌ బ్రిడ్జీలు, లింక్‌ రోడ్లు వంటివి అందుబాటులోకి తీసుకువచ్చామని గుర్తు చేశారు. ఫతేనగర్‌ ఫ్లై ఓవర్‌ విస్తరణ, రైల్వే అండర్‌ పాస్‌ల నిర్మాణం కోసం రైల్వే శాఖ ఎన్‌ఓసీలను కూడా సాధించటం జరిగిందన్నారు.

మదర్సా బారకత్‌ రజా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ ముస్లిం బస్తీలో నిర్మించిన మదర్సా బారకత్‌ రజా భవనాన్ని కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం అధ్యక్షుడు నజీర్‌ ముందుకు వచ్చి ల్యాండ్‌ తీసుకుని సొంత నిధులతో భవన నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సలీం, వాజీ, షేక్‌ అహ్మద్‌, అజీమ్‌, మాము, వసీం, నాయకులు కర్రె జంగయ్య, డివిజన్‌ అధ్యక్షుడు ఇర్ఫాన్‌, మేకల హరినాథ్‌, గౌసుద్దీన్‌, రహీం తదితరులు పాల్గొన్నారు.



మదర్సా బారకత్‌ రజా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్‌ నర్సింహయాదవ్‌ తదితరులు

షేర్‌గల్లీ బోర్డు ప్రారంభం

ఓల్డ్‌ బోయిన్‌పల్లి : ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ షేర్‌గల్లీకి ఏర్పాటు చేసిన బోర్డును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌, నాయకులు నర్సింగ్‌రావు, సయ్యద్‌ ఏజాజ్‌, హరినాథ్‌, అడ్డుబాయి, మట్టి శ్రీను, అశోక్‌, అల్తాఫ్‌ పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలి

● కార్పొరేటర్‌ సబిహా బేగం

మోతీనగర్‌: డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టాలని కార్పొరేటర్‌ సబిహాబేగం అన్నారు. శుక్రవారం జలమండలి జనరల్‌ మేనేజర్‌ హరిశంకర్‌ని కలిసి డివిజన్‌ పరిధిలోని పలు కాలనీల్లోని సమస్యలను వివరించారు. సఫ్దార్‌నగర్‌ ఈ బ్లాక్‌, కేఎస్‌ నగర్‌, అల్లాపూర్‌ జేకే పాయింట్‌, హరినగర్‌ 60 ఫీట్ల రోడ్డు, గాయత్రినగర్‌, హరిహర టెంపుల్‌, ఒప్పొసిట్‌ రోడ్డు, తులసినగర్‌ వంటి ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ శిథిలావస్థకు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా జనప్రియ నగర్‌లో మంచినీరు కలుషితమవుతున్నాయన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి...

అల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలోని సర్వే నెంబర్‌ 18 ప్రాంతంలో జరుగుతున్న స్ట్రామ్‌ వాటర్‌ డ్రైనేజీ పనులను కార్పొరేటర్‌ సబిహా బేగం పరిశీలించారు. నాలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పనుల్లో నాణ్యాత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మేడ్చల్‌ జిల్లా మైనార్టీ సెల్‌ అధ్యక్షులు గౌసుద్దీన్‌, జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్‌ డీఈ శంకర్‌, ఏఈ రంజిత్‌, సయ్యద్‌ నజీర్‌, అబ్దుల్‌ రహీం, మహ్మద్‌ నూర్జాన్‌, అస్లాం, యోగిరాజు తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌

అభివృద్ధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలోని సమత నగర్‌ కాలనీలో రూ.68 లక్షల నిధులతో జరుగుతున్న చిన్న పార్కు సుందరీకరణ, అభివృద్ధి పనులను హైదర్‌నగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదర్‌నగర్‌ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్‌, వర్కు ఇన్‌స్పెక్టర్‌ మహదేవ్‌, కాలనీ అసోసియేషన్‌ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: బీఆర్‌ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సవాల్‌విసిరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలను స్పీకర్‌ సస్పెండ్‌ చేయకపోవటం దుర్మార్గమన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఎక్కడ ఎమ్మెల్యే పదవి పోతుందో అనే భయంతోనే బీఆర్‌ఎస్‌ పార్టీలో ఉన్నామని దొంగ మాటలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యేలు రంగులు మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్‌ పార్టీలో ఉన్నామని చెప్పుకునే ఎమ్మెల్యేలు పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. గతంలో టీడీపీలో గెలిచి నియోజకవర్గం అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరానని తెలిపారు. నాలుగు సంవత్సరాలలో అభివృద్ధి చేయకపోతే రాజీనామా చేస్తానని చెప్పానన్నారు. అభివృద్ధి చేసి బీఆర్‌ఎస్‌ తరఫున 9 మంది కార్పొరేటర్‌లను గెలిపించుకున్నామని తెలిపారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● పీఏసీ చైర్మన్‌, ఎమ్మెల్యే గాంధీ ● సర్వీస్‌ రోడ్డు పనులకు శంకుస్థాపన

ఆల్విన్‌కాలనీ: నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పీఏసీ చైర్మన్‌ గాంధీ అన్నారు. వివేకానందనగర్‌ డివిజన్‌ వివేకానంద నగర్‌ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం నుంచి సౌత్‌ ఇండియా షాపింగ్‌ మాల్‌ వరకు రూ. 70 లక్షల వ్యయంతో సర్వీస్‌ రోడ్డు పనులకు కార్పొరేటర్‌ మాధవరం రోజాదేవి రంగారావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ సమస్యను తగ్గించడానికి సర్వీస్‌ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

కూకట్‌పల్లి: ఆయా డివిజన్‌లలో వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్‌, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్‌లోని రామారావునగర్‌, దీనబంధు కాలనీ, ఆస్‌బెస్టాస్‌ కాలనీలో సుమారు కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్‌ కార్పొరేటర్‌ జూపల్లి సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ధ్యేయమన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నరేష్‌, ప్రభాకర్‌, మహేష్‌, రఫిక్‌, దీపక్‌, రాజు పాల్గొన్నారు.



సర్వీస్‌ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న పీఏసీ చైర్మన్‌ గాంధీ, కార్పొరేటర్‌లు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న పీఏసీ చైర్మన్‌ గాంధీ, కార్పొరేటర్‌ సత్యనారాయణ

అమరులకు ఘన నివాళి

బాలానగర్‌: రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్‌ 11 నుంచి 17 వరకు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో సాయుధ పోరా అమరవీరులకు నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి. కృష్ణ, మనోచారి, శ్రీశ్రీనగర్‌ శాఖ కార్యదర్శి ఎం. దావీద్‌ పాల్గొన్నారు.